నేటి దినపత్రిక

# సూర్య

18వ వసంతంలోకి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం | 07 నవంబర్ 2024 | పేజీలు 8




## 108 అంబులెన్స్ నిర్వహణలో.. అరబిందో భారీ కుంభకోణం

**టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

- **ఏ2 విజయసాయిరెడ్డి వియ్యంకుడి కంపెనీకి ప్రజల సొత్తు దోచిపెట్టిన జగన్ రెడ్డి**
- **గతంలోనే గోల్డెన్ అవర్ విషయం కాగ్ స్పష్టం చేసినా.. పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం**
- **వందల మంది ప్రాణాలు బలి తీసుకున్న అరబిందో యాజమాన్యంపై ఐపీసీ 302 సెక్షన్ కింద కేసులు నమోదు చేయాలి**
- **అరబిందో కంపెనీ అరాచకాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా..**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

108 అంబులెన్సుల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం తమకు రూ.141 కోట్లు చెల్లించాలని అరబిందో కంపెనీ చెబుతోంది.. అరబిందో కంపెనీ ఏ2 విజయసాయిరెడ్డి వియ్యంకుడు రాంప్రసాద్ రెడ్డి, తన అల్లుడు రోహిత్‌కు చెందిందని, వైసీపీ ప్రభుత్వంలో 108 బాధ్యతలను చేజిక్కించుకున్న అరబిందో కంపెనీ వందల కోట్లు దోచుకుని ఎంతో మంది అమాయకుల ప్రాణాలు తీసిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రాణాపాయంలో ఉన్న వారిని సకాలంలో ఆస్పత్రులకు తరలించడంలో అరబిందో కంపెనీ విఫలమైందని, గోల్డెన్ అవర్ పాటించడంలో ఫెయిలైందని కాగ్ నివేదిక గతంలోనే స్పష్టం చేసిందన్నారు. 108 అంబులెన్సుల నిర్వహణలో అరబిందో కంపెనీ వైఫల్యాన్ని కాగ్ బట్టబయలు చేసిన తర్వాత, అప్పటి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. గోల్డెన్ అవర్ పాటించకుండా అమాయకుల ప్రాణాలు బలి తీసేందుకు 108 అంబులెన్సులు ఎందుకు అని ప్రశ్నించారు. వందల కోట్ల అక్రమ సంపాదన కోసం పేదల ప్రాణాలను బలి తీసుకున్న అరబిందో కంపెనీ యాజమాన్యంపై ఐపీసీ 302 సెక్షన్ కింద హత్య కేసు నమోదు చేయాలన్నారు. పొరపాటున కత్తి తగిలి మనిషి ప్రాణాలు పోతే హత్య కేసు నమోదు చేసి జైలుకు పంపుతారన్నారు. వందల మంది ప్రాణాలు బలి తీసుకున్న అరబిందో కంపెనీపై చర్యలు తీసుకోకుండా ముందు అర్జెంటుగా

-మిగతా 2లో

## టీటీడీ బోర్డు మెంబర్‌గా ప్రశాంతిరెడ్డి

- **ప్రమాణస్వీకారం చేసిన కోవూరు ఎమ్మెల్యే**
- **హాజరైన ఎంపీ వేమిరెడ్డి, ముఖ్య నాయకులు**



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర సభ్యులతో కలిసి శ్రీవారి ఆలయంలో ఆమె బోర్డు మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు తనయులు అర్జున్‌రెడ్డి, నీలిమారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి తదితరులు వేమిరెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చైతన్య కృష్ణ, వంశీరెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, చెంచు కిషోర్, జెట్టి రాజగోపాల్, మదన్‌రెడ్డి, మల్లారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అఖండ దీపం వద్ద టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలిగా ప్రమాణస్వీకారం చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తిరుమలలో ఎక్కడా సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## సీఎం చంద్రబాబును కలిసిన గొట్టిపాటి

**ప్రేమతో ఆహ్వానించిన సీఎం**



2లో

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు సామాన్యులకు అందాలి

**రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 30వ డివిజన్ నక్కా గోపాల్ నగర్‌లో 35 లక్షల రూపాయల వ్యయంతో రోడ్లు, పైప్‌లైన్ నిర్మాణ కార్యక్రమానికి బుధవారం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరిత్ర సృష్టించే మెజార్టీతో తనను గెలిపించిన డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఏమాత్రం నిధులు విడుదల చేయలేదని తెలియజేశారు.

-మిగతా 2లో

## దాతలిచ్చిన నిధులెక్కడ ?

**త్యాగరాజు సంగీత కళాశాల నిధులపై విచారణ జరిపించాలి**



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :**

కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలో రిజిస్ట్రేషన్ 196/2003 శ్రీ త్యాగరాజు సంగీత కళాశాలకు వచ్చే నిధులు ఎక్కడికి పోతున్నాయోనని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ కళాశాలకు చెందిన రిజిస్ట్రేషన్‌ను పునరుద్ధించకుండా.. ఎలాంటి అనుమతులు లేకుండా.. లెక్కలు తనిఖీ చేయించకుండా.. ఎలాంటి రిజిస్టరు నిర్వహించకుండా.. కొందరు ముఠాగా ఏర్పడి సంస్థను నడుపుతూ, విరాళాలు దండుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీ త్యాగరాజ సంగీత కళాశాలకు నాయీబ్రాహ్మణ సేవా సంఘం అనే సంస్థ నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. ఆ సంస్థ ఉందో.. లేదో.. తెలుసుకోకుండా గత ప్రభుత్వంలో పంచాయతీరాజ్ కింద ఎంపీ నిధులు రూ.10 లక్షలు మంజూరు చేయగా, మరో రూ.3 లక్షలను కమిటీ హాలు నిర్మాణానికి మంజూరు చేశారు. అయితే ఆ నిధులన్నీ ఏమైపోతున్నాయో ఆ త్యాగరాజ స్వామికి తెలియాలి. డొనేషన్లు రూపంలో వచ్చిన నగదును వారి సొంత అకౌంట్లోకి వేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా అక్కడున్న గదులకు రూ.2 వేలకు బాడుగలు ఇచ్చుకుని, వారి సొంత అకౌంట్లకు వేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయంలో విచారణ చేపట్టి నిందితులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.




### తక్షణమే విచారణ జరపాలి : మల్లికార్జున్ రావు



నార్త్‌రాజుపాలెంలోని శ్రీత్యాగరాజ కళాశాలకు మంజూరవుతున్న నిధులపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించాలని టీడీపీ నాయకులు కరకట్టి మల్లికార్జునరావు కోరారు. కళాశాలకు మంజూరవుతున్న నిధులు పక్కదారి పడుతున్నాయని విమర్శలున్నాయని, పూర్తిస్థాయిలో విచారణ జరిపితే నిజనిజాలు తెలుస్తాయని ఆయన పేర్కొన్నారు.

# ఇక్కడి నుంచి బ్రాందీషాపు తొలగించండి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని దేవత మాల సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన బ్రాందీ షాపును తొలగించాలని మహిళలు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ నెలలోనే ఈ బ్రాందీ షాపు వద్ద ధర్నా చేయడం.. రెండవసారి ఈ సెంటర్లో బ్రాందీ షాప్ ఉండడం వల్ల స్కూలు పిల్లలకు మహిళలకు దేవాలయానికి వెళ్లే భక్తులందరికీ అన్ని రకాలుగా ఇబ్బందులు జరుగుతున్నాయని, ఈ బ్రాందీషాపు వద్ద బహిరంగంగానే మద్యం సేవిస్తూ.. రోడ్డుకు అడ్డంగా పడిపోతున్నారని రెండు రోజులు ముందుగా ఈ దేవత మాల సెంటర్‌లో బెల్ట్ షాపులపైన కూడా పోలీసులు తనిఖీల నిర్వహించి వారికి గట్టిగా వార్నింగ్ ఇవ్వడం కూడా జరిగింది. అయినా కూడా బ్రాందీ షాప్ దగ్గరలోని చుట్టుపక్కల అన్ని షాపులలో బెల్ట్ షాపులు నెరవేస్తున్నారని, వీటి వలన కూడా మహిళలు స్కూల్ పిల్లలు దేవాలయానికి వెళ్లే భక్తులకు చాలా ఇబ్బందిగా ఉందని, కావున సంబంధిత ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ ఉన్న బ్రాందీ షాపును తొలగించాలని మహిళలందరూ డిమాండ్ చేశారు. స్థానిక పోలీసులు జోక్యం చేసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించడంతో వారంతా కలిసి ఇంజమూరు పోలీస్ స్టేషన్‌కెళ్ళి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్ష ఫీజు గడువు పెంపు

### డీఈఓ డాక్టర్ బాలాజీ రావు

**నెల్లూరు విద్య, మేజర్‌న్యూస్ :** 10వ తరగతి పరీక్ష ఫీజు తేదీలను సవరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు విడుదలయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ బాలాజీ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీ వరకు అపరాధ రుసుం లేకుండా ప్రధానోపాధ్యాయులు ఫీజు చెల్లించుటకు గడువు ఉందని, అపరాధ రుసుం రూ.50తో 25వ తేదీ వరకు చెల్లించవచ్చునని, రూ.200 అపరాధ రుసుంతో ఈనెల 26వ తేదీ నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు చెల్లించవచ్చునని, రూ.500 అపరాధ రుసుంతో డిసెంబర్ 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు చెల్లించవచ్చునని ఆయన తెలిపారు. రెగ్యులర్ అభ్యర్థులు అన్ని సబ్జెక్టులకు రూ.125, మూడు సబ్జెక్టుల పైన రూ.125, మూడు సబ్జెక్టుల వరకు రూ.100, ఒకేషనల్ అభ్యర్థులకు అదనంగా రూ.60, మైగ్రేషన్ సర్టిఫికెట్ కొరకు రూ.80 చొప్పున చెల్లించాలని, ఇతర వివరాలకు ప్రభుత్వ పరీక్షల అధికారిక వెబ్‌సైట్ 'డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ బీఎస్ఈ డాట్ ఏపీ డాట్ గావ్ డాట్ ఇన్'లో అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షల విభాగం దర్గా మిఠాలో సంప్రదించాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు తెలిపారు.

### వీవీఆర్ స్కూల్లో పదో తరగతి

# విద్యార్థి ఆత్మహత్య

- నెల్లూరు రూరల్ ధనలక్ష్మిపురంలో దారుణం
- కన్న కొడుకు మృతదేహం వద్ద బోరున వినిపించిన తల్లి
- తన బిడ్డ మృతిపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలో ధనలక్ష్మీపురంలో వీవీఆర్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న ప్రణీత్ అనే విద్యార్థి పాఠశాల గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ముత్తుకూరు ఆర్ఆర్ కాలనీకి చెందిన విద్యార్థి ప్రణీత్ తల్లిదండ్రులకు వెంటనే స్కూల్ యాజమాన్యం ఫోన్ చేసి నారాయణ హాస్పిటల్‌లో జాయిన్ చేస్తున్నామని తెలిపారు. విద్యార్థి తల్లిదండ్రులు తన బిడ్డ చనిపోవడం చూసి బోరున విలపించారు. నా బిడ్డ మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయంటూ కన్నీటి పర్యంతమయ్యారు. మృతదేహంతో పాటు స్కూల్ ఎదుట ఆందోళన నిర్వహించారు. మా బిడ్డ చనిపోవడానికి కారణమేంటి.. అంటూ స్కూల్ యాజమాన్యాన్ని నిలదీశారు.



# సీఎం చంద్రబాబును కలిసిన గొట్టిపాటి.. ప్రేమతో ఆహ్వానించిన సీఎం

**కావలి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల కమ్మపాలెం చెందిన గొట్టిపాటి కుగ్రామంలో పుట్టి తను వ్యాపార నిమిత్తం విజయనగరం జిల్లాలో సోంపేటలో స్థిరపడి అక్కడి రాజకీయ ఉద్దండులైన కింజారపు, బెంగాల వారి కుటుంబ సభ్యులతో సన్నితంగా మెలుగుతూ, అంచలంచెలుగా ఎదిగి గొట్టిపాటి కొండప నాయుడు ఒక ఉన్నతస్థాయికి రావడం విశేషం. తను వ్యాపారం చేస్తున్న గ్రామంలో ఏ సమస్య వచ్చినా.. పేదలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ, సమస్యలను రాజకీయ నాయకుల దగ్గరకు తీసుకెళ్లి పరిష్కరించే విధంగా ముందుకు సాగారు. అలాగే స్వర్గీయ కింజారపు ఎర్రంనాయుడుకి గొట్టిపాటి కొండప్పనాయుడు అత్యంత ఆప్తుడు, సన్నిహితుడు. వారి కుమారుడు ప్రస్తుత ఎంపీ, పౌర విమాన యానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తన తండ్రితో ఉన్న సంబంధాలను అలాగే కొనసాగిస్తూ, 2024 ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ఎన్నికల్లో ఇక్కడి నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష, డాక్టర్ బెంగాల్ అశోక్ బాబు గెలుపునకు



తనవంతుగా తీవ్రంగా కృషి చేశారు. తనను గుర్తించి వారు వారి కుటుంబాల్లో ప్రాధాన్యతను ఇంకా పెంచారు. అదే సన్నిహితంతో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కింజారపు అచ్చంనాయుడుతో కలిసి మంత్రి రామ్మోహన్ నాయుడుతో మర్యాద పూర్వకంగా కలిశారు. అయితే ముఖ్యమంత్రి ప్రేమ పూర్వకంగా ఆహ్వానించడం, ఎన్నికల్లో జరిగిన తన పాత్ర గురించి.. పార్టీకి అందించిన సేవల గురించి వారు సీఎంకి వివరించడం ఆయన్ను అభినందించడం జరిగింది. అనంతరం రాజకీయ పరిస్థితుల గురించి కొంతసేపు చర్చించుకున్నారు. ఏది ఏమైనప్పటికీ గొట్టిపాటి కొండప్ప నాయుడు చిన్న కుగ్రాములో జన్మించి పేద కుటుంబం నుంచి అంచలంచలుగా ఎదిగి ఈ స్థాయిలో ఉన్నందుకు, కొంతమందికి సహాయ సహకారాలు అందించేందుకు దేవుడు ఆయనకు ఒక మంచి అవకాశాన్ని ఇవ్వడం విశేషం. అనంతరం **'సూర్య ప్రతినిధి'**తో మాట్లాడుతూ.. కమ్మపాలంలో పోలేరమ్మ గుడి కట్టిస్తానని మొక్కుకోవడం, దాన్ని నెరవేర్చేందుకు శాయశక్తులా కృషి చేసి నిర్మించడం జరిగిందని, ఆ తల్లి ఆశీస్సులు వల్లే ఈరోజు ఇంత ఉన్నత స్థితికి ఎదిగానని వారు తెలిపారు. తన దగ్గరికి సహాయం అంటూ వచ్చిన వారిని ఎప్పటికీ కూడా విను తిరిగి పంపలేదని, ఉన్నదాంట్లోనే సహాయాన్ని అందించాలని, అలాగే మా గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడేది చేయాలని ఆలోచనతో ఉన్నానని, మా రాజకీయ ముద్దలతో చర్చించి త్వరలోనే ఆ పోలేరమ్మ తల్లి నా కోరికను నెరవేరుస్తుందని ఆకాంక్షతో ఉన్నానని తెలిపారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలు సామాన్యులకు అందాలి

(మొదటి పేజీ తరువాయి)

రాబోయే రోజుల్లో తన నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు అభివృద్ధి పనులకు కోటి రూపాయలు నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎక్కడ కూడా రాజకీయ వివాదాలకు కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకా లు సామాన్యులకు అందే విధంగా కృషి చేయాలని స్థానిక డివిజన్ నాయ కులను శ్రీధర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, డివిజన్ ఇన్చార్జి ఆషిక్ అలీ ఖాన్, డివిజన్ అధ్యక్షుడు మన్నెమాల శ్రీనివాసులురెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్, టీడీ పీ నాయకులు అత్తివరపు యానదయ్య, ఓబుల్‌రాజు, బత్తల కృష్ణ, పల్నా టి మస్తాన్ నాయుడు, ఖాదర్ బాషా, కరీముల్లా, జున్ను, కరీముల్లా, నాయబ్ రసూల్, మస్తాన్ నాయుడు, తురక ఆనందరావు, షేక్ జమీర్, తురక కృష్ణ, కూకటి రాజేష్, కూకటి వేణు, సారధి, కొప్పాల విగ్నేశ్వర రావు, అస్లాం బాయ్, షేక్ ఖాజా, లియాఖత్ ఖాన్, అఫీజ్ హుస్సేన్, ఖాద ర్ బాషా, కొండూరి మహేష్, హాఫిజ్, బంగారు రమణయ్య, శేషయ్య, పెంచలయ్య, విక్రమ్, మున్వార్, ఖాజా, మస్తాన్ (చాణిక్యపురి), బద్దేపూడి కృష్ణ, దుర్గ, కర్ణాల సుబ్బారావు, రాముడు, లక్ష్మణుడు, ఢిల్లీబాబు, కిరణ్, గాడిపర్తి ప్రసాద్, శివరామరాజు, రాజయ్య, ఆనందరావు, ప్రసాద్, రమేష్, అభిదా సుల్తానా, పల్లెపాటి వెంకటలక్ష్మీ, కరీమా, కొండూరు నాగలక్ష్మి, ఆరిఫా, రుక్మిణి, వసంతమ్మ, డివిజన్ జనసేన ఇన్చార్జి ఖరీమ్, జనసేన నాయకులు శ్రీను, నాగరత్నం, కృష్ణవేణి, బీజేపీ నాయకులు వెంకటరావు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

### 108 అంబులెన్సుల నిర్వహణలో..

## అరబిందో భారీ కుంభకోణం



(మొదటి పేజీ తరువాయి)

రూ.141 కోట్లు చెల్లించాలంట, 2011 నుంచి 2016 వరకు 108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతను జీవీకే సంస్థ సమర్ధవంతంగా నిర్వహించిందన్నారు. అప్పట్లో అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం 2016 నుంచి 2021 వరకు కూడా అదే సంస్థను పొడిగించిందన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే జీవీకే సంస్థతో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని ఒక జీఓ ద్వారా బలవంతంగా రద్దు చేసిందని, జీవీకే సంస్థ చేసుకున్న ఒప్పందం ప్రకారం ఒక్కో అంబులెన్సుకు నెలకు రూ.1.31 లక్షలైతే, అరబిందో కంపెనీకి రూ.1.78 లక్షలు చెల్లించారన్నారు. కొత్త అంబులెన్సుకు అయితే నెలకు రూ.2.21 లక్షలకు పెంచారు. నిర్వహణ ఖర్చుల్లో చేసిన ఈ మార్పులతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై రూ.800 కోట్లకు పైగా భారం పడిందన్నారు. ఎవడబ్బ సొత్తు అని అరబిందో కంపెనీకి దోచిపెట్టారని ప్రశ్నించారు. అరబిందో కంపెనీపై అంత ప్రేమ ఎందుకన్నారు. ఏ2 విజయసాయిరెడ్డి వియ్యకుండి కంపెనీకి ప్రజల సొత్తును దోచిపెట్టేందుకు ఆర్నెళ్లలో 6 జీఓలు ఇచ్చారన్నారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ పర్యవేక్షణలో ఉన్న 108 అంబులెన్సులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ఎవరని ప్రత్యేక జీఓ ద్వారా ఆరోగ్యశ్రీ డిప్యూటీ సీఈఓగా నియమించారని, మరో జీవోతో ఉద్యోగోన్నతి కల్పించారన్నారు. జగన్మోహన్ రెడ్డికి తోడుగా ఏ2 విజయసాయిరెడ్డి జైలులో ఉండి దోచుకోవడానికి సలహాలు చెప్పాడని, చెత్త భాషతో సోషల్ మీడియాలో విమర్శలు చేస్తాడని, ప్రజల సొత్తు అప్పనంగా దోచిపెడతారా.. విజయసాయి రెడ్డి వియ్యకుండి కంపెనీ కోసం విచ్చలవిడిగా జీఓలు ఇచ్చి ప్రజల సొత్తు దోచిపెట్టడం క్షమించరాని నేరమన్నారు. అరబిందో కంపెనీ ముసుగులో జరిగిన అరాచకాలపై విచారణ జరపాలని మా ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. 108 అంబులెన్సుల నిర్వహణ విషయంలో గోల్డెన్ అవర్ పాటించడంలో విఫలమైన ఆ సంస్థపై హత్య కేసు నమోదు చేయాల్సిందేనని, ఎంత మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారో తేల్చాలన్నారు. అంబులెన్సుల ట్రిప్పుల నమోదు విషయంలోనూ అక్రమాలు జరిగాయని, ఐదేళ్లలో జరిగిన భారీ దోపిడీపై సమగ్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఆకస్మికంగా స్కానింగ్ కేంద్రాలు తనిఖీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరములోని స్కానింగ్ కేంద్రాలను అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా లెప్రసి ఎయిడ్స్ క్షయ నివారణాధికారి డాక్టర్ షేక్ ఖాదర్ వలి, జిల్లా మాస్ మీడియా అధికారి కె.కనకరత్నంలు బుధవారం ఆకస్మికగా తనికీలు నిర్వహించారు. జయభారత్ ఆసుపత్రి, శ్రీసాయికిరణ్ మెటర్నిటీ, ఫెర్టిలిటీ ఆసుపత్రి, దీప్తి ఫెర్టిలిటీ సెంటర్, ఫైన్ హాస్పిటల్, యువీ రోహిణి గైనిక్ ఇన్ఫెర్టిలిటీ, మెటర్నిటీ క్లినిక్‌లను సదరు అధికారులు తనికీ చేసి పలు రికార్డులు, నివేదికలు, ఫామ్ ఎఫ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ షేక్ ఖాదర్ వలి స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, అట్లు చేసిన ఎడల గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కానింగ్ కేంద్రాల నిర్వహకులకు పీసీ అండ్ పిఎన్‌డీటీ చట్టం నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ధరలు పట్టికను ప్రదర్శించాలని ఆదేశించారు. స్కానింగ్ పరీక్షలు నిర్వహించిన ప్రతి గర్భిణీ వివరములను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, సంబంధిత నెల వారి నివేదికలను ప్రతి నెల 2వ తేదీ లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలోని డెమో విభాగంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో వీరివెంట శ్రావణ్ కుమార్, టీవీ కోఆర్డినేటర్, ఆర్టిస్ట్ కమ్ ఫోటోగ్రాఫర్ కె.ముని మహేష్ పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ ఉద్యోగులకు ఎన్ఐసీ ద్వారా శిక్షణ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సూచనల మేరకు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ నగరపాలక సంస్థ కార్యాలయంలో పనిచేయు చున్న సిబ్బందికి బుధవారం ఎన్ఐసి టీం వారి ద్వారా ఈ ఆఫీస్, ఈ ఫైలింగ్ నిర్వహణ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ హినాయతుల్లా, సెక్షన్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## సైదాపురంలో 'వ్యసనం' షార్ట్ ఫిలిమ్ చిత్రీకరణ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల పరిధిలోని సాయిబాబా గుడి దగ్గర ఉన్నటువంటి ఆంజనేయస్వామి పూజలు నిర్వహించి ఊటుకూరు మహేందర్ రెడ్డి ఈ యొక్క మూవీకి క్లాప్ కొట్టడం జరిగింది. అయితే సమాజంలో జరిగే సంఘటనల పైన అనగా కంటిన్యూగా మద్యం సేవించడం కుటుంబ బాధ్యతలు పట్టించుకోక పోవడం గుట్కాలు, పాన్ పరాకులు మొదలగు చెడు అలవాట్లు పై దాని పట్ల వ్యసనంగా మారుతున్న జనాలు పైన వీరు తమదైన శైలిలో వ్యసనం అనే టైటిల్ పైన "ఎస్‌వి ఆర్ట్స్" బ్యానర్ వారు ఈ యొక్క షార్ట్ ఫిలిమ్ ద్వారా జనాలకు అర్థమయ్యేలా ఈ యొక్క ఫిలిమ్‌ను తీస్తున్నామని తెలియజేశారు. డైరెక్టర్ శ్రీకాంత్ భీమవరపు ప్రొడ్యూసర్ నరసింహారాజు బోధనపల్లి రావణ్ మస్తాన్ మహీంద్ర పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలు ఆకస్మిక తనిఖీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా స్త్రీ శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి బి.హేనా సుజన్, ఐసీడీఎస్ ప్రాజెక్టు నెల్లూరు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిణి కె.లక్ష్మీ దేవి నెల్లూరు ప్రాజెక్టు పరిధిలోని బాలాజీ నగర్ సెక్టారు నందు గల చింతారెడ్డిపాళెం- జనరల్, చింతారెడ్డిపాళెం ఎస్సీ-2 అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసినారు. చింతారెడ్డిపాళెం- జనరల్ అంగన్వాడీ కేంద్రములో 12 మంది ప్రీ స్కూల్ పిల్లలకు గాను 8 మంది హాజరులో ఉన్నారు, మరియు చింతారెడ్డిపాళెం ఎస్సీ-2 నందు 14 మందికి గాను 9 మంది పిల్లలు హాజరు లో ఉన్నారు. అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలను ఉద్దేశించి ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచే విధముగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపి, పిల్లలకు కాచి చల్లార్చిన మంచి నీరును మాత్రమే అందించాలని, అలాగే పిల్లలు భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కొనేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. చింతారెడ్డిపాళెం- జనరల్ అంగన్వాడీ కేంద్రములో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే 0-5 సం.ల పిల్లల ఎత్తు, బరువులను పరిశీలించి అంగనవాడీ కేంద్రంలో పిల్లల బరువు ఎత్తు చూడడం వలన పిల్లల శారీరక అభివృద్ధి సక్రమంగా ఉందా లేదా అని తెలుసుకోవచ్చున్నారు. తద్వారా పిల్లల లోప పోషణకు గురికాకుండా చూడవచ్చని తల్లులకు తెలియచేసినారు. ఇందులో భాగంగానే నిర్మాణం పనులు పూర్తి అయి ఉన్న చింతారెడ్డిపాళెం ఎస్సీ-1 అంగన్వాడీ కేంద్రము యొక్క సొంత భవనాన్ని పరిశీలించి నిర్మాణం పనులు పూర్తి అయినందులకు హర్షం వ్యక్తం చేశారు. వీరి వెంట బాలాజీ నగర్ సెక్టారు సూపరువైజరు ఎం.నాగేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి భద్రత విషయంలో ప్రజల సహకారం అవసరం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** శాంతి భద్రతలను పరిరక్షించే విషయంలో పోలీసులకు ఆయా గ్రామ ప్రజల నుంచి సహకారం అవసరమని ఎస్ఐ నరేష్ కోరారు. మండలంలోని దండిగుంట పంచాయతీలు మంగళవారం రాత్రి గ్రామస్తులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో రాత్రిపూట గస్తీని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే దండిగుంట గ్రామంలో పర్యటించి స్థానికులతో చర్చించి అక్కడ పరిస్థితులను తెలుసుకోవడం జరిగిందన్నారు. శాంతి భద్రతలను పరిరక్షించే విషయంలో గ్రామస్తుల సహకారం చాలా అవసరమని తెలిపారు ఇప్పటికే కొన్నిచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, మిగిలిన చోట్ల కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిత్యం నిఘా ఉంచుతామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మల్లికార్జున, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు డీఎస్సీ ఉచిత శిక్షణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు డీఎస్సీ శిక్షణ కొరకు ఈనెల 10న జరుగబోవు స్క్రీనింగ్ టెస్ట్‌కు అన్ని విధాలుగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కర్ రావు సంబంధిత అధికారులను కోరారు.డీఎస్సీ శిక్షణార్థులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో ఉచిత శిక్షణ కొరకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ కొరకు సమన్వయ కమిటీ సమావేశం డిఆర్‌ఓ ఛాంబర్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ.. ఈనెల 10న ఉదయం 10:30 గంటల నుండి 1:30 వరకు ఆన్లైన్ విధానంలో జిల్లాలోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్, నెల్లూరు, జెనెక్స్ విజన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ టెక్నాలజీ, నెల్లూరు, గీతాంజలి ఇనిస్టూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ గంగవరం, పిబిఆర్ విశ్వోదయ ఇనిస్టూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కావలి, డిబిఎస్ ఇనిస్టూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మద్దూరుపాడు, కావలి, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్, కందుకూరులలో జరుగునన్నారు. జిల్లాలో మొత్తం 499 మంది విద్యార్థినీవిద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మంచినీటి వసతి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు విద్యార్థులందరూ ఉదయం 10 గంటలకు ఖచ్చితంగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, అదేవిధంగా స్మార్ట్ వాచీలు, మొబైల్ ఫోన్స్, క్యాలిక్యులేటర్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు పరీక్షా కేంద్రం లోనికి అనుమతి లేదన్నారు. జ్ఞానభూమి వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్షలు విషయమై అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ నెంబర్ 95816 30003 సంప్రదించవచ్చునన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డీడీ శ్రీనివాసులు, ఐటిడిఏ పిఓ పరిమళ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పెంచలయ్య, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రతినిధులు హాజరయ్యారు.

# 20వ వార్డులో 'సూరా' ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వనమోదు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 20వవార్డు పరిధిలో ఆ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం సభ్యత్వనమోదు కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనలతో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టామని, ముమ్మరంగా సాగిస్తున్నామని సూరా భాస్కరరెడ్డి పేర్కొన్నారు. లక్ష్యం మేరకు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు నాగులూరు చిన్నబ్బయ్య, నాగులూరు ప్రసాద్, గుర్నాధం కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# డీబీఎస్ కళాశాలలో అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్ రెడ్డి**



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆసియా అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీలను బుధవారం డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలు వేదికగా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి సంయుక్తంగా నిర్వహిస్తున్న అండర్-19, 68 కబడ్డీ పోటీలను ఘనంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గెలుపు ఓటమితో సంబంధం లేకుండా జట్టు విజయమే లక్ష్యంగా పోరాడాలని తెలిపారు. అలాగే కబడి ఆడే వారు మిమ్మల్ని మీరు మీరే తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అలాగే చదువులతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే వ్యక్తికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. క్రీడా పోటీలకు ఆతిథ్యం ఇచ్చిన డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే ఎమ్మెల్సీ చంద్ర శేఖర్‌రెడ్డి కళాశాల యాజమాన్యం, కార్యక్రమా నికి హాజరైన అతిధులు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కళాశాల చైర్మన్, కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ, క్రీడల్లో రాణించే వ్యక్తులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో రాయితీ కల్పించే అవకాశం ఉంటుందని, కాబట్టి మన రాష్ట్ర క్రీడని ఈ ఆటకు మంచి ప్రాధాన్యత ఉందని ప్రతి జట్టు కూడా విజయమే లక్ష్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. మా కళాశాలలో 13 జిల్లా జట్లు ఈ పోటీల్లో పాల్గొనడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్, మన రాష్ట్ర సాంస్కృతి కార్యక్రమం మైనా కోలాటం కావలి విద్యార్థులచే నిర్వహించారు. అతిథులుగా హాజరైన వారు ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివి రావు, డివి ఈవో మధుబాబు, ఆర్ఐఓ శ్రీనివాసులు స్టేట్ కబడ్డీ అబ్జర్వర్ గంగాధర్, నెల్లూరు జిల్లా అండర్ 19 ఆర్గనైజింగ్ సెక్రెటరీ డి.శిరీష్ డిఎస్టి ఓ.రాజు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైస్ సత్యనారాయణ, జెబీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కళాశాల ప్రసాద్ రెడ్డి, జెడ్పిహెచ్ఎస్ స్కూల్ చిరంజీవి, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా జరుగుతున్న కార్తీక మాస లక్ష దీపోత్సవ ఏర్పాట్లు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల సహకారంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న కార్తీక మాస లక్ష దీపోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత 8 సంవత్సరాలుగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాస లక్ష దీపోత్సవాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది నవంబర్ 8, 9, 10 తేదీల్లో నెల్లూరు నగరంలోని విఆర్సి మైదానంలో లక్ష దీపోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లను శరవేగంగా చేస్తున్నారు. ఇప్పటికే ప్రధాన వేదిక పనులు పూర్తికాగా, దీపోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లైటింగ్ పనులు చేస్తున్నారు. యాగశాల నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి. భక్తుల కోసం ప్రత్యేకంగా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నాసిక్ త్రయంబకేశ్వరంలోని శివుడి నమూనా, అయోధ్య రామాలయం నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

**పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్‌ను..**

# వెంటనే విడుదల చేయాలి : ఏబీవీపీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) బుధవారం నెల్లూరు నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక అన్నమయ్య సెంటర్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంటనే విద్యా ర్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చెయ్యా లని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నికల్ సెల్ కన్వీనర్ తోట బాలాజీ మాట్లాడుతూ.. ఈ రాష్ట్ర ప్రభు త్వం అధికారంలోకి రాగానే ఫీజు రీయింబ ర్స్మెంట్ విడుదల చేస్తాం అని నారా లోకేష్ మోసం చేసి విద్యార్థులు చేత ఓటు వేసి గెలిపిం చుకున్న పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో కనిపిస్తుంది. ఈరోజు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా కళాశాలల యాజమాన్యం విద్యార్థులను ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంది. నూతన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 5నెలలు ఐనప్పటికీ విద్యార్థులకు ఏటువంటి న్యాయం జరగలేదు అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పడకుండా విద్యార్థులు రోడ్డుల మీదకి రావలసిన పరిస్థితి ఈరోజు కనిపిస్తుంది. అయ్యా.. లోకేష్ మీరు ప్రతిసారి విద్యార్థుల పక్షాన ఉన్న, విద్యార్థులకు మోసం చెయ్యను అని ఒట్టి మాటలు చెప్పడం కాదు ఈ యెక్క పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చెయ్యండి. లేని పక్షంలో మీ క్యాంప్ ఆఫీస్ ముట్టడికైనా వెనుకాడబోమని ఈ రోజు నెల్లూరు నుంచి విద్యార్థి పక్షాన ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విభాగ్ కన్వీనర్ రాజశేఖర్, నెల్లూరు నగర సహాయ కార్యదర్శిలు నవీన్, సుకుమార్ జోనల్ ఇన్‌చార్జ్ హేమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ అధికారిగా ప్రసాద్ నియామకం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి గ్రామపంచాయతీ బిట్-1 గ్రామ రెవెన్యూ అధికారిగా ప్రసాద్ నియామకం కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను పలువురు కలిసి శు భాకాంక్షలు చెప్పారు. బుధవారం వీఆర్వో మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రధానంగా విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసే ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని వీఆర్వో పేర్కొన్నారు. అదేవిధంగా భూముల సమస్యలపై అధికారుల సలహాలు తీసుకొని పనిచేస్తామని గ్రామ రెవెన్యూ అధికారి అన్నారు.

## యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వరి వేరుశనగ పంటల సాగు విషయంలో రైతులు తప్పనిసరిగా యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చునని జిల్లా వ్యవసాయ శాఖ వనరుల కేంద్ర ఏడీఏ మారుతీ దేవి తెలిపారు. మండలంలోని రామతీర్థం, రామచంద్రా పురం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారుమడులా యాజమాన్యం, నీటి యాజమాన్యం, ఎరువులు, పురుగుల మందుల యాజమాన్యం పద్ధ తులను వ్యవసాయ అధికారుల సూచనల మేరకు పాటించటం వల్ల తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలను సాధించవచ్చునని ఆమె తెలి పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య, విస్తరణ అధికారులు వెన్నెల, సాయి మహేష్, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు



**కందుకూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు పట్టణంలోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం కందుకూరు పట్టణా నికి చెందిన గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావుని మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసి యేషన్ సభ్యులు పట్టణంలో భద్రత దృష్ట్యా నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలు ఏర్పాటు కొరకు 3లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ డివిజనల్ అధికారి పి.బాలసుబ్రమణ్యం, కందుకూరు సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ వెంకటేశ్వరరావు గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదాలతో మాజీ ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు, మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిగారిని బుధవారం సాయంత్రం కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగంటి మహీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదాల క్యాంపు కార్యాలయంలో ఇరువురు నాయకులు పలు అంశాలపైన చర్చించారు.



# మాకొద్దు మహాప్రభో.. బ్రాందీ షాప్

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పాత మునిసిపల్ కార్యాలయ సమీపంలోని పరమేశ్వరి నగర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వైన్ షాపు.. మాకొద్దు మహా ప్రభువు అంటూ స్థానికంగా ఉన్న ముస్లింలు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన మద్యం షాపును ఎత్తివేయాలని ముస్లింలు ఆందోళన చేయడంతో ఈ ప్రాంతంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు, ఒకటో నగర పోలీసులు భారీ ఎత్తున అక్కడికి చేరుకుని ఆందోళనకారులను సద్దుమణిగించారు. ఈ సందర్భంగా ఒకటో నగర్ సీఐ మాట్లాడుతూ బ్రాందీ షాప్‌పై అభ్యంతరాలు ఏమన్నా ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకున్న పోవాలని ప్రజలకు నచ్చ చెప్పారు. నిబంధన ఉల్లంఘించి షాప్‌పై దౌర్జన్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మైనార్టీ నాయకుడు సెమీర్‌ఖాన్ మాట్లాడుతూ.. షాపును ఎత్తెయ్యాలని స్థానికులు డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని వెంటనే తొలగించాలని కోరారు. జనావాసాల్లో మద్యం దుకాణాలను ఏర్పాటు చెయ్యడం ఘోరమన్నారు. మద్యాన్ని ఒక ఆదాయ వనరుగా ప్రభుత్వం భావించడం సిగ్గుచేటన్నారు. మంత్రి నారాయణ జోక్యం చేసుకుని మద్యం దుకాణాన్ని మూసెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కటారి అజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ దశాబ్దాల తరబడి మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో సాగు, తాగునీరు కరువై రైతులు, యువత వలసబాటపడుతున్నా టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఉదయగిరి–బండగానిపల్లి ఘాట్ రోడ్డు, ఉదయగిరి–నందవరం రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని ఏళ్లతరబడి ప్రజలు పాలకులు, అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేసినా ఫలితం లేదన్నారు. ఉదయగిరి వైద్యశాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక, వైద్యులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందడంలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈనెల 10న వరికుంటపాడు, ఉదయగిరి, సీతారావ పురం మండలాలకు సంబంధించి ఉదయగిరిలో సీపీఎం ప్రాంతీయ మహాసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే డిసెంబరు 7, 8వ తేదీల్లో జిల్లా మహాసభలు ఇందల కూరుపేట, ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో రాష్ట్ర మహాసభలు నెల్లూరులో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య, పరుద్దీన్బాషా, కోడె రమణయ్య, తిరుపతయ్య, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబంలో హత్య జరిగినా అది క్రిమినల్ యాక్టివిటీనే..



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఒక ఆడబిడ్డకు రక్షణ కల్పిస్తానని పవన్ కళ్యాణ్‌ని మాట్లాడటం సబబు కాదు కాకాని సార్.. పదేళ్ళు సర్వేపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వ్యవహరించిన ప్పటికీ పూచికపుల్లంత అభివృద్ధి సాధించక పోగా సహజ వనరులు దోచుకున్న మీరు ఈరోజు ప్రతిపక్షాలను చూసి ఏడవడం సబబు కాదు. రాష్ట్ర ప్రజలందరూ కూడా తమ సమస్యలను తీర్చ గలిగే నాయకుడు రేపటి భవితను కాపాడగల నాయకుడు పవన్ కళ్యాణ్ అని నమ్ముతున్నారు. గ్రామాల అభివృద్ధి సాధిస్తే దేశం ప్రగతి సాధించినట్టే అనేవిధంగా అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగులు వేస్తున్నారు. మంత్రి నారాయణ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అభివృద్ధి దిశగా నెల్లూరు సిటీనేకాక రాష్ట్ర ప్రగతిని కాపాడేందుకు రాజధాని నిర్మాణంలో తన నైపుణ్యాన్ని చాటుతున్నారు. ప్రజా ప్రతినిధి అని మరిచిపోయారో లేక మంత్రి పదవి పోయిన తర్వాత మతిభ్రమించిందో అర్థం కావడం లేదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సర్వేపల్లి నియోజకవర్గ సమస్యల్ని సోమిరెడ్డి ఎంతో హుందాగా ప్రశ్నించారు. మంత్రి నారాయణ ఎన్‌డిఏ కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధి దిశగా ప్రయాణం సాగిస్తుంటే ఓర్వలేక పరుష పదజాలాలతో దూషించడం సబబు కాదు ఇప్పటికే ఉచితంగా ప్రజా ప్రభుత్వం ఇసుక ఇస్తుంటే మీరు రోడ్లమీద వచ్చి నవ్వుల పాలయ్యారు. నోటికి వచ్చినట్టు మాట్లాడే నాయకులందరినీ ప్రజలు తరిమికొట్టిన పరిస్థితిని మర్చిపోయి మరింత ప్రజా వ్యతిరేకతను మూటకట్టుకుంటున్నారు. ఏపీ టిట్కో చైర్మన్ జనసేన పార్టీ నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ సూచనలతో సామాన్య ప్రజల సమస్యలకు బాసటగా నిలిచి అశేష ప్రజాధరణ పొందిన జనవాణి కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా కార్యాలయంలో కూడా ప్రారంభించారు. ప్రతి బుధ, శని వారాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ జనసేన నాయకులు ప్రజా సమస్యల అర్జీలు పరిష్కారం చూపి జనాలకు చేరువ అవుతున్నారు. ఈ బుధవారం కూడా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర రామిరెడ్డి, విశ్రాంత ఇంజనీరు వెంకటేశ్వరరావు జనవాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద అర్జీలు స్వీకరించారు.

## దీక్ష మాలదారులకు అన్నదానం



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** హరిహర తనయ అయ్యప్ప సేవ సమాజం గురు స్వామి దేవళ్ళమొహన్ రెడ్డిపేట మధు ఆద్వర్యంలో అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప మాల దారణ చేసిన భక్తులకు అన్నదానం చేశారు. అన్న ప్రసాదంను 200 నుండి 300 మంది స్వాములు స్వీకరించారని ఈ కార్తీక మాసం పూర్తి అయ్యేంత వరకు ఈ అన్నదానం ఇదే విదంగా కొనసాగూతూ ఉంటుందని ప్రతి ఒక్క స్వామి అయ్యప్పమాల వేసిన స్వాములు శివ మాలధారణ చేసిన స్వాములు ఉపయెగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట మదు స్వామి పేట శివ స్వామి పప్పు శెట్టి చరన్ స్వామి మందా వెంకట రణారెడ్డి స్వామి మాతూరు చైతన్య, ఐయప్ప స్వాములు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను స్వాధీనం





**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం ముసునూరు టోల్ ప్లాజా వద్ద రూరల్ సీఐ రాజేశ్వరరావుకు అందిన సమాచారం మేరకు రాజేశ్వరరావు ఆదేశాలతో ఎస్ఐలు బాజీ బాబు, బాలకృష్ణ తమ సిబ్బందితో టోల్ ప్లాజా దగ్గర తనిఖీలు నిర్వహిస్తుండగా ఒంగోలు వైపు నుంచి చెన్నై వైపుకు అక్రమంగా తరలిస్తున్న వెళ్తున్న టీఎన్.08.సీవై.8040, టీఎన్.52.ఎం.5659 నెంబరు గల లారీలలో ఉన్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని రూరల్ పోలీసులు స్టేషన్కు తరలించారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంటింటికీ రేషన్ పంపిణీ పథకం తనిఖీ



**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** నార్త్ రాజుపాలెం గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 11 పరిధిలో ఐదు కేజీ బియ్యం అరకేజీ చక్కెర ఒక కేజీ కందిపప్పు ఇవ్వాల్సి ఉండగా బియ్యం చక్కెర ఇచ్చి చేతులు దులుపుకుంటున్న వైనం. అదేమని ప్రశ్నిస్తే కార్డుదారుడు కందిపప్పు తీసుకోవడం లేదని చెపుతున్నారని, ఈ విషయంపై సీఎస్‌డీటీ బాల కోటమ్మను వివరణ కోరగా నార్త్ రాజుపాలెం గ్రామంలో బియ్యం చక్కెరతోపాటు 250 కేజీ కందిపప్పు ఇచ్చామని ప్రతి ఒక్క కార్డుదారుడికి రేషన్ చక్కెరతోపాటు కేజీ కందిపప్పు ఇవ్వాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా.. అలా ఇవ్వని పక్షంలో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## అయ్యప్ప మాలలు వేసుకున్న భక్తులు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్వామి అయ్యప్ప దేవస్థానం, నెల్లూరు. నగరం వేదయపాలెంలో వేంచేసిఉన్న శ్రీ స్వామి అయ్యప్ప స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా బుధవారం నగరం నలుమూలల నుంచి పలువురు స్వాములు అయ్యప్ప మాలలు వేసుకుని స్వామి దీక్షను స్వీకరించారు. అయ్యప్ప స్వామి దేవస్థానం వారు మధ్యాహ్నం భక్తులందరికీ భిక్ష అన్నదానంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్తయ్య పలువురు భక్తులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పూర్వప్రాధమిక విద్య





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అత్యంత ఆకర్షణీయంగా ఆటలు, పాటలతో చిన్నారులకు పూర్వప్రాధమిక విద్య అందిస్తున్నామని, ఈ విషయాన్ని అందరికీ అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. బుధవారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో మండలంలోని బట్టేపాడు అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించగా సిడిపివో పి.సునీలత అతిధిగా పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సునీలత అంగన్‌వాడీకేంద్రాల సేవలు, చిన్నారుల పూర్వప్రాధమిక విద్య తదితరాలను గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఓ చిన్నారికి అన్నప్రాసన కార్యక్రమం కూడా నిర్వహించి వారి తల్లిదండ్రులు సంతోషపడేలా చేశారు. ఇటీవల ప్రభుత్వం సక్ష్యం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పలు అంగన్‌వాడీ కేంద్రాలకు న్యూటిగార్డెన్స్, మరుగుదొడ్లు మంజూరు చేశారు. బట్టేపాడు అంగన్‌వాడీ కేంద్రానికి కూడా ఒక మరుగుదొడ్డి మంజూరుకాగా నిర్మాణం ప్రారంభమైనందున సునీలత పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కేశవనారాయణమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు తిరుప తమ్మ, భారతి, పలువురు మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రంగస్థల, జానపద, పండిరిభజనల, తోలు బొమ్మలాటల, వీధిభాగవతంల కళాకారుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వమైనా తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ప్రాంతంలోని కళాకా రుల సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. గత ప్రభుత్వం వద్ద ఎంతగా మొరపెట్టుకున్నా వృద్ధకళాకారులకు పెన్షన్లు, ఆర్టీసీబస్సుల్లో రాయితీ, కళాకారులకు గుర్తింపుకార్డుల మంజూరు, దేవాలయాల్లో, ఆధ్యాత్మిక కేంద్రాల్లో ప్రదర్శనలకు అవకాశం ఇవ్వకపోగా రంగస్థల వృత్తికళాకారులకు బ్రతుకుదెరువుగా ఉన్న చింతామణి నాటక ప్రదర్శనను నిషేధించారని వారు ఆవేదనతో తెలిపారు. గతంలో 15సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లాలో 560మందికి మాత్రమే వృద్ధకళాకారుల పెన్షన్ మంజూరు చేశారని, అనంతరం ఎంతగా మొరపెట్టుకున్నా 60సంవత్సరాలు దాటిన అర్హులు వందలాదిమంది ఉన్నా వారికి పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. చింత మణి నాటక ప్రదర్శనపై విధించిన నిషేధం రద్దుచేయాలని అరిచిగీపెట్టినా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకొనకుండా పెడచెవినపెట్టిందన్నారు. కళాకారులకు గుర్తింపుకార్డులంటూ దరఖాస్తున్న స్వీకరించిన గత ప్రభుత్వం కార్డులివ్వనేలేదన్నారు. వయసుమీరిన అర్హులైన కళాకారులకు పెన్షన్లు మంజూరు చేయలన్నా జిల్లాపౌరసంబంధాలశాఖకు దరఖాస్తులు చేసే అవ కాశం కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని వారు ఆవేదనతో తెలిపారు. గుర్తిం పు కార్డులుంటే ఏదేని ప్రదర్శనలకు వెళ్ళే సమయంలో ఎవరూ అడ్డుకో నకుండా ఉంటుందని భావించినా ఆకార్డులు ఇవ్వలేదన్నారు. ప్రదర్శనల కోసం వివిధ ప్రాంతాలకు ప్రయాణాలు చేయాల్సి ఉన్నందున ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని కూడా కోరినా పట్టించుకోలేదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా కళాకారుల వృత్తి ప్రాధాన్యతగా అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, అందరు కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని, ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని, కళాప్రదర్శనలే వృత్తిగా నమ్ముకొని సరైన అవకాశాలు లేక ఇబ్బందిపడుతున్నందున కళాకారుల ప్రదర్శనలకు దేవాల యాలు, ధార్మికసంస్థల్లో అవకాశం కల్పించాలని వారు నేటి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తామూ ప్రజలమేనని, ఓటర్లమేనని, తాము కూడా ప్రజాప్రతినిధులను ఎన్నుకున్నామని, అన్నివర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్న ప్రభుత్వం కళాకారులను కూడా ఆదుకోవాలని, తమ సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

# ‘కంచి’ సామాజికసేవలు అమోఘం, అనితరసాధ్యం

**కళ్యాణమండపానికి భూమిపూజ హర్షణీయం**

**ఐఏఎస్ అధికారి మధుసూధనరెడ్డి**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలో శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్, పారిశ్రామికవేత్త కంచి పరరమేశ్వరరెడ్డి అంది స్తున్న సామాజికసేవలు అమోఘం, అనితరసాధ్య మని తమిళనాడు ఐఏఎస్ అధికారి మధు సూధనరెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు–ముంబాయి జాతీయరహదారిపై ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజి ఎదుట విశాలమైన స్థలంలో కంచి పరమేశ్వరరెడ్డి –జయమ్మదంపతులు నూతన కళ్యాణ మండప నిర్మాణానికి వేద మంత్రాల మధ్య భూమిపూజచేశారు. పరమేశ్వరరెడ్డి దంపతుల కళ్యాణమండప భూమిపూజా కార్యక్రమానికి అతిధిగా హాజరైన మధుసూధనరెడ్డి ప్రసంగిస్తూ కంచి దాతృత్వం, మానవతాసేవాతత్పరత అత్యంత అమోఘమ న్నారు. స్థానిక జిల్లా ప్రభుత్వవైద్యశాలలో ప్రతినిత్యం దాదాపు800మంది ఔట్‌పేషెంట్లు, వారితోపాటు వచ్చే సహాయకులు, ఇన్‌పేషెంట్ల వద్ద ఉండే సహాయకులకు అన్నిరకాల కూరలతో అత్యంత రుచికరమైన భోజనాన్ని నిత్యకాలం అందించేలా రెండేళ్ళ నుండి కొనసాగిస్తున్నారని, ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతి చెందినా ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున అందజేస్తున్నారని, ఒక శవరధయాత్రా వాహనం, ఐదు శవశీతలపేటికలు సమకూర్చా రని, ప్రతిభ చూపే విద్యార్థులకు భూరిపారి తోషికాలు అందజేస్తున్నారని, తీవ్రంగా జనాలు తాగునీటికి ఇబ్బందిపడుతున్న మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలిలో శీతలతాగు నీటి కేంద్రాలను ఏర్పాటుచేయగా రోజుకు 2నుండి 3వేల మంది దాహార్తి తీర్చుకుంటు న్నారని మధుసూధన్‌రెడ్డి పేర్కొంటూ ఆయన సేవానిరతిని, సేవలను కొనియాడారు. కంచి పరమేశ్వరరెడ్డి అల్లుడు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తనమామయ్య సమాజానికి అంది స్తున్న సేవలు అత్యంత ఉదాత్తమైనవని శ్లాఘిం చారు. నిత్యాన్నదాత, సామాజికసేవాప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి ప్రసంగిస్తూ దైవబలం, దైవసంకల్పంతో తాను సమాజానికి తనవంతుగా సేవలందిస్తున్నానని, తనకు అనేక ప్రజాసంఘాల వారు సహకారమిస్తున్నారని, వారందరికి ధన్య వాదాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆత్మకూరుకు చెందిన ప్రముఖులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, కంచి అభిమానులు తదితరులు పాల్గొని ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచి కుమార్తె,అల్లుడు సత్యనారాయణరెడ్డి, ప్రవళ్ళిక, వియ్యంకుడు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టుకతో లోపాలున్నవారికి ప్రభుత్వ సేవలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లాప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో ఉన్న బాల భవిత కేంద్రంలో పుట్టుకతో ఏదేని లోపాలు న్నవారికి వైద్యసేవలంది స్తున్నామని ఈకేంద్ర వైద్యాధి కారి తెలిపారు. కొందరికి వంకరపాదాలు, గ్రహణమొర్రి, తదితర 12 లోపాలుంటాయన్నారు. అలాంటి వారికి ప్రభుత్వ బాలభవిత కేంద్రంలో వైద్యసేవలు లభిస్తా యన్నారు. పురిటిబిడ్డల నుండి 18 సంవత్సరాలలోపు వారికి ఉచితంగా వైద్యం అందిస్తామన్నారు. న్యూరల్‌ట్యూబ్ డిఫెక్టలు, డౌన్‌సిండ్రోమ్, గ్రహణమొర్రి, వంకరపాదాలు, పుట్టుకతోనే వినికిడిలోపం, సంక్రమిత కంటిపొర, గుండెసంబంధిత వ్యాధులు, నాడీమండల సమస్యలు, జ్ఞానపరంగా అభివృద్ధిలో ఆలస్యం, మాటలు సరిగా రాకపోవడం తదితర సమస్యలకు చికిత్స అందిస్తామన్నారు. ఈ కేంద్రంలో చిన్నపిల్లల వైద్యులు, వైద్యాధికారి, డెంటల్ వైద్యులు, సామాజిక కార్యకర్తతోపాటు మానసికంగా అభివృద్ధిలేని పిల్లలకు విడతలవారీగా సైకాలజిస్ట్ కౌన్సిలింగ్ చేస్తారన్నారు. శారీరక ఎదుగుదల లోపాలున్నవారికి ఫిజియోథెరపి సౌకర్యం కూడా ఉందన్నారు. ల్యాబ్ సౌకర్యంతోపాటు కంటివిభాగం, స్టాఫ్‌నర్సులు కూడా ఉన్నారని, అవసరమైన వారు ఈ బాలభవితకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కౌన్సిలర్ మృతిచెంది ఏడాదిపూర్తి..

# ఎన్నికల ఊసే నాస్తి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 12వ వార్డుకు చెందిన కౌన్సిలర్ మృతిచెంది ఏడాదిపూర్తికాగా ప్రభుత్వం ఉప ఎన్నిక నిర్వహించే యోచనే చేయడంలేదు. సాధారణంగా ఒక కౌన్సిలర్ మృతిచెందితే ఆరునెలలనుండి ఏడాదిలోగా ఉప ఎన్నిక నిర్వహిస్తారన్న ప్రచారం ఉంది. కాగా గత సెప్టెంబర్‌లో 12వవార్డు మున్సిపల్ కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి (వైసిపి) అనారోగ్యంతో మృతిచెందారు. ఈ వార్డుకు ఇప్పటివరకు ఎన్నిక నిర్వహించాలన్న యోచనే కానరావడం లేదు. ఈవార్డులో ఉప ఎన్నిక జరపాలని కొందరు నాలుగునెలల క్రితం మున్సిపల్ కమీషనర్‌కు ఒక వినతిపత్రం కూడా సమర్పించారు. ఆయన ఈ విన్నపాన్ని ఉన్నతాధికారులకు పంపామని తెలిపారు. కానీ ఇంకా ఉప ఎన్నిక నిర్వహించే పరిస్థితే కానరావడం లేదు. మరి ప్రభుత్వం ఎన్నినెలలకు ఉప ఎన్నిక జరుపనుందో చూడాల్సి ఉంది. యుగలక్ష్మి వైసిపి అభ్యర్థిగా అప్పట్లో తెలుగుదేశం అభ్యర్థి గోరిపర్తి నాగభూషణమ్మపై పోటీచేసి విజయం సాధించారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన ఆర్డీవో పావని



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని ఏపి బాలికల గురుకుల పాఠశాలను బుధవారం స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదులను, ఆవరణను, తదితరాలను పరిశీలించారు. అనంతరం వంటగదులను ,అక్కడ తయారుచేసిన భోజనపదార్థాలను పరిశీలించారు. విద్యార్థినిలకు వడ్డించిన భోజనాన్ని కూడా పరిశీలించారు. ఆమె విద్యార్థినిలతో మాట్లాడుతూ భోజనం నాణ్యతగా రుచికరంగా అందిస్తున్నారా, ఏదేని సమస్యలున్నాయా, తాగునీటి సౌకర్యం ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిర్వహణ గురించి ప్రిన్సిపాల్‌తో, సిబ్బందితో కూడా ఆమె మాట్లాడారు.



# కందమూరు, ములుముడిలో పొలం పిలుస్తోంది




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని కందమూరు, ములుముడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానం నుండి సీనియర్ శాస్త్రవేత్త మధుసూదన్ రావు పాల్గొని రైతులకు వరి పంటను ఆశించే తెగుళ్లు, వాటి నివారణ చర్యలు గురించి తెలియజేశారు. వరిలో ముఖ్యంగా వచ్చే కాండం కుళ్ళు తెగులు, పాముపొడ తెగులు గురించి వివరించి వాటి నివారణకు హెక్సకొనజోల్ 400మిల్లి లీటర్లు ఒక ఎకరానికి లేదా ప్రొపికొనజోల్ 200 మిల్లీ లీటర్లు ఒక ఎకరానికి కలిపి పిచికారీ చేయాలని తెలియజేశారు. తదుపరి నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులు మాట్లాడుతూ.. వరిలో సమగ్ర పోషక యాజమాన్యం గురించి వివరించి సిఫార్సు మేరకే రసాయన ఎరువులు వాడాలని తెలియజేశారు. తదుపరి మండల వ్యవసాయాధికారి ఎస్.వి నాగమోహన్ మాట్లాడుతూ.. రబీ సీజనుకు అనుకూలమైన వరి విత్తనాలను గురించి విత్తన ఎంపికలో పాటించవలసిన మెలకువలు గురించి తెలియజేసారు. రైతులు నాణ్యమైన విత్తనాల కోసం అధికృత సంస్థల నుండి మాత్రమే విత్తనాన్ని సేకరించి మొలకశాతం పరీక్షించుకుని 80శాతం కంటే ఎక్కువగా మొలకశాతం ఉన్న విత్తనాలను మాత్రమే ఉపయోగిచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్ గాంధీ, అనూష, స్థానిక నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పొదుపు రైతు సంఘాల బలోపేతానికి కృషి : ఏపీఎం




**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని పొదుపు రైతు సంఘాల బలోపేతానికి తాను ఎల్లవేళల కృషి చేస్తానని మండల వెలుగు శాఖ ఏపీఎం వైనా రుతు తెలిపారు. బుధవారం వెలుగు కార్యాలయంలో జరిగిన రైతు సంఘాల సమావేశంలో ఏపీఎం వైనారుతు మాట్లాడుతూ.. రైతు సంఘాలకు అవసరమైన పనిముట్లు, విత్తనాలు, సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందిస్తుందని దీనిని రైతు సంఘాల వినియోగించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఆధునిక పంటలు పండించుకునే వారికి ప్రభుత్వం మరింత చేయూత అందిస్తుందని తెలిపారు. రైతు సంఘాలకు హార్టికల్చర్ ద్వారా సబ్సిడీ రూపంలో డ్రిప్ ఇరిగేషన్, కూరగాయల పెంపకం, లాంటివి ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రతి రైతు సంఘం తమ తోటి సభ్యులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించుకుంటూ మెలకువలు తెలుసుకోవాలని తెలిపారు. పండిన వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులను అడిగి తెలుసుకోవాలని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా వచ్చే ఆదాయంతో ఆ కుటుంబం మరింత ముందుకు పోవాలని తెలిపారు. గ్రూపులోని సభ్యులు గ్రామంలోని ప్రతి ఇంటి వద్దనే కూరగాయలు పెంచుకునే విధానంపై చర్చించుకోవాలని తెలిపారు. రైతు గ్రూపుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం కావాలన్నా వెంటనే అందిస్తుందని తెలిపారు. సబ్సిడీపై ఎరువులు సైతం ప్రభుత్వ అందిస్తుందని తెలిపారు. పంటల సాగు కొరకు బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పిస్తామని, ప్రభుత్వం ఇస్తున్న అన్ని అవకాశాలను ఉపయోగించు కొని రైతు సంఘాలు ముందుకు పోవాలంటే తెలిపారు.

# టీడీపీ సభ్యత్వాలను ముమ్మరంగా చేస్తున్నాం : మాలేపాటి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్య క్షులు మాలేపాటి సుబ్బానాయుడు కావలిలోని వారి కార్యాల యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలే పాటి మాట్లాడుతూ.. టీడీపీ సభ్యత్వాలను 60 శాతం పూర్తి చేసే దిశగా సభ్యత్వాలు నమోదు చేస్తున్నా మని తెలియజేశారు. చంద్రబాబు ఆదేశా లను తూచా తప్పకుండా పాటిస్తూ, ప్రజలకు పార్టీ సభ్యత్వం పొందడం వలన జరిగే ప్రయోజనాలు తెలియజేస్తూ, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. రోడ్లు, కాలువల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం గుంతలు లేని ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పనులు జరుగుతున్నాయని వారు తెలిపారు. రైతులకు సకాలంలో పుష్కలంగా నీరు అందుబాటులో ఉందని, మరోసారి రైతు ప్రభుత్వంగా చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలైన దీపం పథకం, ఇసుక ఫ్రీ స్కీములను అమలు పరచడంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం నకిలీ మద్యం అమ్మి వేల కోట్లు దోచుకున్నారని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వంలో నాణ్యమైన మద్యం తక్కువ ధరలకు ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారని, కానీ కావలి నియోజకవర్గంలో బెల్ట్ షాపులో నిర్వహిస్తున్నారని మరి వీటి పైన చర్యలు తీసుకోరా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, నిజమే అది కూడా సీఎం దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు.

## నోటీసులు తిరస్కరించారు..

# సాగరమాలకు అదనపు భూములు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సాగర మాల ప్రాజెక్టు రోడ్డు నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో కూడా అదనపు భూములు ఇచ్చేందుకు రైతుల సిద్ధంగా లేదని ఈ నేపథ్యంలో ఈపూరు బిట్-1 రైతాంగం అధికారులకు ఖరాఖండిగా చెప్పేశారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయం సిబ్బంది సర్వే నెంబర్లు 321, 325, 326, 327 నందు సుమారు 3.54 ఎకరాల భూ సేకరణ చేస్తున్న నేపథ్యంలో అవసరమైన అవార్డు విచారణ ప్రక్రియను నిర్వహించారు. విచారణకు హాజరుకావాలని రెవెన్యూ అధికారులు నోటీసులు రైతులకు జారీ చేసినప్పటికీ భూములు ఇవ్వడం ఇష్టం లేని రైతాంగం ఆ నోటీసులను సున్నితంగా తిరస్కరించారు. ఆర్డీవో వస్తున్నారని రైతులు వస్తే మాట్లాడుకుంటారని అధికారులు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని గౌరవిస్తూ రైతులు అవార్డు విచారణకు రావడం జరిగింది. స్థానిక తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు తిన్నెలపూడి సిద్దు ఆధ్వర్యంలో వెడిచర్ల రంగయ్య, నాగరాజు,ఏడుకొండలు, ప్రసాదు, వెడిచర్ల రవి అనే రైతులు అధికారుల వద్దకు వచ్చారు. తమ సమస్యలను వినిపిస్తూ పారిశ్రామిక అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఇప్పటికే కొంత భూములు ఇచ్చామని ఇంకా కూడా మిగిలిన భూములు తీసుకుంటే తమ జీవితాలు ఏం కావాలని కనుక భూములు ఇచ్చే ప్రసక్తే లేదని ఈ విచారణలో చెప్పడం జరిగింది. రైతులతో మాట్లాడుతామని నెల్లూరు నుంచి బయలుదేరిన ఆర్డీవో పరిపాలన పరమైన పనుల వల్ల రాలేకపోతున్నారు అనే విషయాన్ని రైతులకు తెలియజేసి విచారణ జరిపిన అధికారులు రైతులతో మాట్లాడారు. భూసేకరణ అధికారులు రవీంద్ర, తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి రైతులతో మాట్లాడటం జరిగింది. సాగర మాల ప్రాజెక్టు రోడ్డు నిర్మాణం పాత అలైన్మెంట్ గురించి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి తెలియజేశామన్నారు. ఎమ్మెల్యే రైతులకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు రైతులు తరఫున అధికార పార్టీ నాయకులు తిన్నెల పూడి సిద్దు చెప్పడం జరిగింది. రెండు రోజుల్లో రైతులంతా కలిసి ఎమ్మెల్యేను సంప్రదిస్తామని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు సహకరిస్తూ మరింతగా లబ్ధి పొందేందుకు వీలు చూసుకోవాలని అధికారులు రైతులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెరమన లో మెడికల్ క్యాంపు



**సంగం, మేజర్‌న్యూస్ :** పెరమన గ్రామంలో జ్వరాలు ఉన్నాయన్న సమాచారంతో బుధవారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది పెరమన గ్రామం మొత్తాన్ని లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ అశోక్ మాట్లాడుతూ.. వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగ వలెనని, వేడి వేడిగా తయారు చేసిన పదార్థాలు మాత్రమే భుజించ వలెనని, పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకొనవలేనని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకొనుటకు తగు జాగ్రత్తలు తీసుకొనవ లేనని తెలియజేశారు. అలాగే దోమలు కుట్టకుండా దోమ తెరలు, మస్కిటో కాయిల్స్ వాడడం ద్వారా కీటక జనిత వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని తెలియజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆరోగ్య విద్యను బోధించారు. అదేవిధంగా వీధులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడవలసినదిగా స్థానిక పంచాయతీ కార్యదర్శికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ మల్లెంకొండయ్య, హెచ్ఈ ఆరోగ్య మేరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరిస్తాం

**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమాన్ని కొడవలూరు మండలం గండవరం గ్రామంలో నిర్వహించారు. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వేలో తాటకులదిన్నె చింతచిలిక పెమ్మారెడ్డిపాళెం దర్గా హరిజనవాడ అరుందతివాడ పెయ్యలపాళెం తలారిపాళెం గ్రామ రైతులు అనేక సమస్యలు తీసుకువచ్చారని తన పరిదిలో ఉన్నటువంటి సమస్యలు తప్పకుండా తీరుస్తామని తమ పరిదిలో లేనటువంటి సమస్యలను పై అదికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి తెలియచేశారు. యల్లాయపాళెం గ్రామానికి చెందిన రైతు వడ్లపూడి రమణమ్మ మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వం వారు గోట్ల పాళెంలో సర్వే నెంబర్ 777లో 0.50 ఈనాం భూమి ప్రభుత్వం వారు ఇచ్చారని ఆ యొక్క భూమిని రీ సర్వేలో బోమ్ము మోహన్ తండ్రి సుబయ్య అను పేరుతో మార్చారని ఈ విషయం తహసిల్దార్ దృష్టికి తీసుకువచ్చానని, విచారించి చేసితగు న్యాయం చెస్తామని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్ఫూర్తిరెడ్డి, రీ సర్వే టీడీ అరుణ్ కుమార్ మండల సర్వేయర్ శ్రీలత బాయ్, విర్వో ఖాదర్ బాష, ఎడుకొండలు, సర్పంచ్ బుచ్చు రాజకుమారి, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# పాపకన్ను ఉత్తర క్రియలకు హాజరైన తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మాజీ సమితి అధ్యక్షులు పాపకన్ను రాజశేఖర్ రెడ్డి ఇటీవల కాలం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం రాపూరు మండలంలోని వేపినాపి గ్రామంలో దివంగత నేత పాపకన్ను నివాసంలో జరిగిన ఆయన ఉత్తరక్రియలకు తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ దివంగత నేత పాపకన్ను రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా పాపకన్ను కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఉత్తరక్రియలకు హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డిగారు, మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరీగ మురళిధర్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి విక్రమ్‌రెడ్డి, నల్లపు రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఉదయగిరి వైసీపీ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాపకన్ను సోదరులను పరామర్శించారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవుని డాక్టర్ రమేష్ తెలిపారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ ఎమ్.పెంచలయ్య ఆదేశాలు మేరకు జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి డాక్టర్ ఎం.రమేష్, జిల్లా మాస్ మీడియా అధికారి కె.కనకరత్నంలు ప్రైమ్ చిల్డ్రన్ హాస్పిటల్, జికె స్పెషాలిటీ హాస్పిటల్, గాయత్రి స్కాన్ సెంటర్, శ్రీసాయి చేతన హాస్పిటల్‌లను ఆకస్మిక తనికీలు నిర్వహించినారు. స్కానింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్న పలు రికార్డులు, నివేదికలు, ఫామ్ ఎఫ్‌లను అధికారులు తనికీ చేసి పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి డాక్టర్ ఎం.రమేష్ స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, అట్లు చేసిన ఎడల గర్భస్థ లింగ నిర్ధారణ నిషేద చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు. ధరల పట్టిక ప్రదర్శించాలని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించినారు. స్కానింగ్ కేంద్రాల నిర్వహకులకు పిసి, పిఎన్‌డిటి చట్టం నియమ నిబంధనల పై అవగాహన కల్పించినారు. స్కానింగ్ పరీక్షలు నిర్వహించిన ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలను సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసి, సంబంధిత నెల వారి నివేదికలను ప్రతి నెల 2వ తేదీ లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి వారి కార్యాలయంలోని డెమో విభాగంలో సమర్పించవలసినిదిగా ఆదేశించారు. సకాలంలో నెల వారి నివేదికలను సమర్పించని వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనికీలో వీరివెంట ఆర్టిస్ట్ కమ్ ఫొటోగ్రాఫర్ కె.మునిమహేష్ పాల్గొన్నారు.

## కాలిన ట్రాన్స్‌ఫార్మర్.. ఎండుతున్న వరి పంట



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గుడినరవ గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో సాగులో ఉన్న వరిపంట ఎండిపోతుందని బుధవారం రైతులు వాపోయారు. గత 15 రోజుల క్రితం గ్రామంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ట్రాన్సా పార్మర్ కాలిపోయిందన్నారు. దాని పరిధిలోని ఐదెకరాల వరికి అప్పటి నుంచి నీడి తడులు అందించకపోవడంతో నెర్రెలుబారి పంట ఎండుతుందన్నారు. వేల రూపాయలు పెట్టుబడులు సాగు చేసిన వరి పంట కళ్లెదుటే ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫర్మర్కు మరమ్మత్తులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎన్నిమార్లు సూచించినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా. అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి ఎండుతున్న వరి పంటను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా గార్డెన్ వరల్డ్ ప్రథమ వార్షికోత్సవం

- హాజరైన పలువురు ప్రముఖులు
- లక్ష మొక్కల పంపిణీకి జెట్టి నవీన్ కుమార్ రెడ్డి శ్రీకారం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని పొట్టే పాలెం సమీపంలో జెట్టి నవీన్ కుమార్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గార్డెన్ వరల్డ్ ప్రథమ వార్షికోత్సవాన్ని బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, నారాయణ హాస్పిటల్ డీజీఎం అలిమిలి చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి నేత ఇందుపూరు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ రెడ్డి, గార్డెన్ నీడ్స్ అధినేత గౌతమ్ మల్హోత్రా, రవి గార్డెన్స్ అధినేత రవి, శివాజీ యూత్ ఫౌండేషన్ అధినేత మోపూరు భాస్కర్ నాయుడు కుంచాల విజయ్ భాస్కర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి సుజిత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. నవీన్ రెడ్డి నర్సరీ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గార్డెన్ వరల్డ్ అధినేత జెట్టి నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడాలన్న సమున్నత లక్ష్యంతో గార్డెన్ వరల్డ్‌ను స్థాపించామన్నారు. తమ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని లక్ష మొక్కలను విద్యాలయాలు, ఆలయాలు వివిధ స్వచ్ఛంద సంఘాలు ప్రజలకు అందజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గార్డెన్ వరల్డ్‌లో ఇండోర్ ఔట్ డోర్ మొక్కలకు 10శాతం నుంచి 50శాతం రాయితీ ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

## మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డిని కలిసిన నాయకులు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని మండలంలోని దండిగుంట గ్రామ మాజీ సర్పంచ్ కాగోళ్లు చిన్న మస్తానయ్య, కాగోళ్లు పద్మలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని ప్రసన్న కుమార్‌రెడ్డి నివాసంలో కలిసిన వీరు మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అన్నం రామచంద్రయ్య, కాగోళ్లు పవన్, లగుతోటి వినయ్, ఈదురు మల్లికార్జున్, కాగుల్లు అశోక్ పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులకోసం అధికంగా ఆశావహాల తహతహ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం త్వరలో నామినేటెడ్ పోస్టులకు ఆపార్టీకోసం శ్రమించిన వారిని నియమిస్తారని చెబుతుండడంతో ఆత్మకూరు నియోజక వర్గంలో ఆశావహులు అధికంగానే కన్పిస్తున్నారు. గతంలో నామినేటెడ్‌పోస్టులు భర్తీఅవుతాయని అందరూ భావిస్తుండేవారు. విజయవాడలో వరదలు రావడంతో వాయిదాపడ్డాయని చెబుతున్నారు. ఎప్పుడెప్పుడు విజయవాడలో సాధారణపరిస్థితి ఏర్పడుతుందా, నామినేటెడ్ పోస్టులు దక్కుతాయా అని నాయకులు ఆతృతగా ఎదురుచూస్తుండేవారు. ఇటీవల కొన్ని నామినేటెడ్ పదవులు భర్తీకాగా ఆత్మకూరు ప్రాంతానికి ఏమీ రాలేదు. కాగా రెండురోజుల క్రితం ఆత్మకూరు శాసన సభ్యులు, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తెలుగుదేశం సభ్యత్వకార్యక్రమ సమీక్ష సందర్భంగా త్వరలో నిమినేటెడ్ పోస్టులు భర్తీకానున్నాయని పేర్కొన్నారు. దాంతో ఆశావహుల్లో మరింతగా ఆతృత మొదలైంది. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి వివిద నామినేటెడ్ పోస్టులను కూటమిలోని తెలుగుదేశంకు 60శాతం, జనసేనకు 30శాతం, బిజెపికి 10శాతం ఇచ్చేలా ఇప్పటికే నిర్ణయించిన

### 'ఆనం' ప్రకటనతో పెరిగిన ఆతృత

విషయం తెల్సిందే. ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు ఇటీవల ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి విజయానికి కృషిచేశారు. ఆయన ఎమ్మెల్సీ పదవిపై ఆశలుపెట్టుకున్నారని తెలుస్తోంది. మరో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యనాయుడు మేనల్లుడు, నెల్లూరు కిమ్స్‌హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తాళ్ళూరు గిరినాయుడు అన్నివిదాల ఆనం విజయం కోసం అహర్నిశలు తీవ్రంగా శ్రమించారు. ఆయనకు రాష్ట్రస్థాయి చైర్మెన్ పదవి లభించగలదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇక జిల్లాకేంద్రసహకారబ్యాంకు మాజీ చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేయాలని భావించి వీలుకానందున విరమించుకొని ఆయనకు అభిమాననేత ఆనం విజయం కోసం తీవ్రంగా కృషిచేశారు. ఆయనకు కూడా రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మెన్ పదవి దక్కగలదని భావిస్తున్నారు. నియోజకవర్గస్థాయిలో తెలుగుదేశంనేతగా ఉన్న మాజీ మండలాధ్యక్షుడు పుట్టం బ్రహ్మానందరెడ్డి కూడా



నామినేటెడ్ పదవి ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. అనాదిగా పార్టీలో ఉంటూ వివిద నియోజకవర్గాలకు పరిశీలకులుగా వ్యవహరించిన రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, అనాదిగా పార్టీకోసం తీవ్రంగా శ్రమిస్తున్న రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇక మండలాల స్థాయిలో పార్టీలో వివిద స్థాయిల్లో ఉన్న నేతలు కూడా అత్యధికంగానే నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్నారని తెలుస్తోంది. దీర్ఘకాలిక ప్రధాన ప్రజాసమస్యలపై పోరాటాలు సాగిస్తూ నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్‌గా వ్యవహరించిన నలిశెట్టి శ్రీధర్ కూడా ఓమోస్తర్ నామినేటెడ్ పోస్టు పొందగలరని భావిస్తున్నారు. బిజెపిలో సీనియర్లు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్‌లు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే పార్టీ అధిష్టానం పార్టీకోసం కృషిచేసిన సీనియర్ల జాబితాలు సేకరించిందని, పోస్టులకు ఎంపికలో ప్రాధాన్యతాక్రమం ఉంటుందని భావిస్తున్నారు. కొందరు నేతలు తమ బయోడేటాలను అధిష్టానానికి అందించారని కూడా తెలుస్తోంది. ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల, మర్రిపాడు మండలాల్లో దాదాపు 100మంది నామినేటెడ్ చిన్నా,పెద్దా పదవులకోసం ఆశపడుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. పట్టణ, మండల టిడిపి అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కూడా ఆశావహుల జాబితాలో ఉన్నారని తెలుస్తోంది.